ఆదివారం 29 సెప్టెంబర్ 2024

ఈ-పేపర్ తెలుగు డైలీ

# ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/




విలేకరులు కావలెను

RNI NO T/TG/2024/1093

Cell : 7013794396

అతితక్కువ కాలంలో 65వేలకు పైగా రీడర్ల మనసు దోచుకున్న ఇయ్యాల్టి న్యూస్ లోకల్ 2 గ్లోబల్ ... ఈ పేపర్ డైలీ పత్రికలో పని చేయుటకు తెలంగాణ వ్యాప్తంగా విలేకరులు కావలెను. కనీస విద్యార్హత కలిగి జర్నలిజంపె ఆసక్తి, తెలుగులో టైప్ చేయగలవారై ఉండాలి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలతో పాటు అన్ని మండలాల వారిగా విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత.. ఆసక్తి ఉన్న వారు వెంటనే సంప్రదించండి.

OFFICE ADDRESS
RRR MEDIA, PATELNGAR, AMBARPET, HYD-500013
email id.ramannews9@gmail.com






హైడ్రా బుల్డోజర్ కంటే.. ముందే నేనుంటా.. అంబర్ పేట మూసీ నిర్వాసితులకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ భరోసా.. 2లో



పెళ్లి చూపులకని వచ్చాడు..వెళ్లేటప్పుడు ఏం చేశాడంటే....? 3లో



ఛీ ఛీ... పచ్చి మిర్చీతో వెరైటీ ఐస్ క్రీమ్ అంట... ఇలా కూడా చేస్తారా..!. 3లో



సర్జికల్ స్ట్రైక్స్‌తో ఉగ్రవాదానికి బుద్ధి చెప్పాం... జమ్మూకాశ్మీర్ ఎన్నికల ప్రచారంలో మోదీ వ్యాఖ్య.. 3లో

# ఫ్యామిలీ డిజిటల్ కార్డులో
# మహిళే యజమాని..

## అక్టోబరు 3 నుంచి పైలెట్ ప్రాజెక్టు: సీఎం రేవంత్ రెడ్డి



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 28:** కుటుంబ డిజిటల్ కార్డులో మహిళనే ఇంటి యజమానిగా గుర్తించాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మహిళ ఇంటి యాజమాని కాగా, ఇతర కుటుంబ సభ్యుల పేర్లు, వారి వివరాలు కార్డు వెనుక ఉంచనున్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డులకు (ఎఫ్‌డీసీ) సంబంధించి సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డులపై సెప్టెంబర్ 25 నుంచి 27 వ తేదీ వరకు కర్ణాటక, మహారాష్ట్ర, రాజస్థాన్, హర్యానాల్లో పర్యటించిన అధికారులు చేసిన అధ్యయనంపై ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. డిజిటల్ కార్డుల రూపకల్పలో ఆయా రాష్ట్రాలు ప్రజల నుంచి సేకరించిన వివరాలు, కార్డు ద్వారా కలిగే ప్రయోజనాలు, లోపాలను అధికారులు సీఎంకు వివరించారు.

**డిజిటల్ కార్డుల రూపకల్పనపై రేవంత్ ఆదేశాలు**

అనంతరం ఫ్యామిలీ డిజిటల్ కార్డుల రూపకల్పనపై అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి పలు ఆదేశాలు ఇచ్చారు. ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డులు, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఐటీ, వ్యవసాయ, ఇతర సంక్షేమ పథకాల్లోని డేటా ఆధారంగా కుటుంబాల నిర్ధారణ చేయాలని అధికారులకు సూచించారు. ఇతర రాష్ట్రాలలో కార్డుల రూపకల్పనతో పాటు వాటి జారీలో

మిగతా.. 2లో

## పేదలను ఇబ్బంది పెట్టాలనేది హైడ్రా అభిమతం కాదు

### హైడ్రా కమిషనర్ రంగనాథ్



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 28: పేదలకు ఇబ్బంది చేయాలనేది హైడ్రా అభిమతం కాదని, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణే సంస్థ లక్ష్యమని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు. పరిశుభ్రమైన వాతావరణం అనేది రాజ్యాంగంలో భాగమని, పరిశుభ్రమైన వాతావరణం జీవించే హక్కులో భాగమని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆస్తులను రక్షించాలని రాజ్యాంగంలో పేర్కొన్నారని, ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించే బాధ్యత హైడ్రాకు ఉందని స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమాల్లో హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని రంగనాథ్ తెలిపారు. కొన్ని కట్టడాలను కూల్చితే హైడ్రా బాగా పనిచేస్తుందని కితాబు ఇచ్చారన్నారు. అక్రమ కట్టడాలను మాత్రమే కూల్చివేశామని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకే సీఎం హైడ్రాను తీసుకొచ్చారని రంగనాథ్ స్పష్టం చేశారు. విపత్తు నిర్వహణ, ఆస్తుల పరిరక్షణ హైడ్రా బాధ్యతనని వెల్లడించారు. అమీన్‌పూర్‌లో ప్రభుత్వం భూములు పెద్దఎత్తున అన్యాక్రాంతం అయ్యాయని రంగనాథ్ తెలిపారు. అమీన్‌పూర్‌లో గతంలో ఓ హాస్పిటల్‌ను కూల్చినా మళ్లీ నిర్మించారన్నారు. అమీన్‌పూర్‌లో హాస్పిటల్‌ను కూల్చివేశారని ప్రచారం చేస్తున్నారని, కూల్చిన ఆస్పత్రిలో రోగులెవరూ లేరని, ఆస్పత్రిని కూల్చేముందు వీడియోరికార్డు చేసినట్లు తెలిపారు.

## 36 గంటలుగా తీవ్ర జ్వరంతో బాధపడుతున్న..

### కేటీఆర్ కీలక ప్రకటన..



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 28: హైడ్రా బాధితులకు అండగా ఉంటామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇటీవల హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. బాధితుల పక్షాన పోరాడతామని చెప్పారు. దీంతో ఈరోజు బాధితులంతా తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. కేటీఆర్ తో తమ గోడు వెళ్లబోసుకుందామని భావించారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను బీఆర్ఎస్ నేతలకు వివరించేందుకు వచ్చారు. కానీ తెలంగాణ భవన్ కు వచ్చిన హైడ్రామా బాధితుల వద్దకు కేటీఆర్ రాలేకపోయారు. దీంతో వెంటనే సోషల్ మీడియా వేదికగా తాను అందుబాటులో లేకపోవడానికి గల కారణాలను కేటీఆర్ వివరించారు. 36 గంటలుగా తీవ్ర జ్వరంతో బాధపడుతున్నట్లు ట్వీట్ లో వెల్లడించారు. ఆయన జ్వరం, దగ్గు, జలుబుతో బాధపడుతున్నానని పేర్కొన్నారు. వైద్యుల సూచనల మేరకు యాంటీ వైరల్, యాంటీబయాటిక్స్ మందులు వాడుతున్నట్లు తెలిపారు. త్వరలో కోలుకుంటానని, తప్పకుండా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి వస్తానని పేర్కొన్నారు. బీఆర్ఎస్ కార్యాలయానికి పెద్దఎత్తున తరలివస్తున్న హైడ్రా బాధితులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ ఎమ్మెల్యేలు, పార్టీ న్యాయవిభాగం అండగా ఉంటుందని తెలిపిన కేటీఆర్. తెలంగాణ భవన్ కి వస్తున్న హైడ్రా బాధితులకు అండగా నిలబడాలని పార్టీ నాయకులకు, పార్టీ శ్రేణులకు కేటీఆర్ సూచించారు.

## న్యాయ వ్యవస్థ కూడా కృత్రిమ మేథను ఉపయోగించుకోవాలి

### రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 28 : ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం సాంకేతికంగా ఎన్నో మార్పులు వస్తున్నాయని న్యాయ వ్యవస్థ కూడా కృత్రిమ మేథను మరింత ఉపయోగించుకొని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ధనికుడితో పోలిస్తే పేదవాడు న్యాయం పొందడంలేదని మెరుగైన సమాజం కోసం ఈ విధానంలో మార్పు రావాలని రాష్ట్రపతి అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ న్యాయబద్ధంగా సత్యాగ్రహ దీక్ష చేసి, ఆదర్శంగా నిలిచారని ముర్ము అన్నారు. స్వాగతం పలికిన సీఎం రేవంత్ రెడ్డి : నిబద్ధత, పారదర్శకంగా పనిచేస్తే న్యాయవాద వృత్తిలో ఎంతో ఎత్తుకు ఎదగొచ్చని ముర్ము తెలిపారు. నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన 21 స్నాతకోత్సవంలో ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, సీఎస్ శాంతి కుమారి, డీజీపీ జితేందర్ స్వాగతం పలికారు. రాష్ట్రపతి చేతుల మీదుగా బంగారు పతకాలు : నేరుగా నల్సార్



విశ్వవిద్యాలయానికి చేరుకున్న రాష్ట్రపతికి సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పీఎస్ నరసింహ, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే స్వాగతం పలికారు. నల్సార్ విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ, ఎల్ఎల్ఎంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు రాష్ట్రపతి చేతుల మీదుగా బంగారు పతకాలు అందించారు.

## మరోసారి నల్లగొండ నుంచే ఉద్యమానికి సిద్ధమవుతున్న

# గులాబీ దళం..

### కారుపార్టీ కొత్త వ్యూహం ఏందంటే..?



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 28:** తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావొస్తున్నా.. ఎన్నికల నాటి వేడి ఇంకా రాజుకుంటూనే ఉంది. పాలక ప్రతిపక్షాలు తగ్గేదేలె అంటున్నాయి. ఇలాంటి సందర్భంతో అత్యంత కీలకమైన స్థానిక ఎన్నికలు రాబోతుండటంతో.. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పక్కా వ్యూహం సిద్ధం చేస్తోందట. ప్రభుత్వ వైఫల్యాలపై పోరుబాటకు సన్నద్ధమవుతోంది. తనను పడగొట్టి.. కాంగ్రెస్ ఖిల్లా కట్టుకున్న ఆ జిల్లా నుంచే.. దాన్ని అమలు చేయబోతోందట..! రేవంత్ సర్కార్ వైఫల్యాలపై భారత రాష్ట్ర సమితి పోరాటానికి సిద్ధమవుతోంది. ప్రజావ్యతిరేక విధానాలతో పాటు మంత్రుల వ్యవహార శైలి, అవినీతి, అరాచకాలు, అవినీతిని ఎండగట్టే లక్ష్యంగా కార్యాచరణ రూపొందిస్తోంది. ప్రభుత్వ ప్రజా వ్యతిరేకతను అనుకూలంగా మార్చుకునేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. ఇప్పటి నుండే స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా ప్రజాక్షేత్రంలోకి వెళ్లేందుకు బీఆర్ఎస్ ప్లాన్ చేస్తోందట. కదనరంగంలో దిగేందుకు అధినేతలు కేసీఆర్, కేటీఆర్ రెఢీ అవుతున్నారట. నియోజక వర్గాల పర్యటనకు సిద్ధమవుతున్నారట. ఇందుకు మరోసారి నల్లగొండ నుంచే ఉద్యమానికి బీఆర్ఎస్ సిద్ధమవుతోందన్న టాక్ వినిపిస్తోంది. రాష్ట్రంలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ ల మధ్య వార్ నడుస్తోంది. రైతుబంధు, హైడ్రా వంటి కీలకమైన అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ నేతలు ముప్పేట దాడి చేస్తున్నారు. మరోవైపు ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ సమరానికి సిద్ధమవుతోంది. ఇందుకు నల్లగొండ నుంచి శ్రీకారం చుట్టాలని బీఆర్ఎస్ భావిస్తోందట. రాష్ట్రంలో రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చి 9 నెలలు పూర్తవుతున్న నేపథ్యంలో.. బీఆర్ఎస్ ఎదురుదాడికి సిద్ధమవుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలిరోజుల్లో ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వాలని కేసీఆర్ భావించారు. ఈ తొమ్మిది నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గట్టేందుకు బీఆర్ఎస్ కార్యచరణ రూపొందిస్తోందట. ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హైడ్రా వివాదాస్పదమవుతోంది. ఇప్పటికే హైడ్రా పై బీఆర్ఎస్ నేతలు కేటీఆర్,

మిగతా.. 2లో

## ఇంటర్ ఫస్టియర్ అడ్మిషన్ల గడువు మరోసారి పొడిగింపు

### ఎప్పటి వరకు అంటే..

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 28: ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్ల గడువును బోర్డు మరోసారి పొడిగించింది. రూ.500 ఆలస్య రుసుముతో వచ్చే నెల (అక్టోబర్ 15) వ తేదీ వరకు పొడిగించింది. ఇంకా 3 వందలకు పైగా కాలేజీల అనుబంధ గుర్తింపు పెండింగ్ లో ఉండటంతో బోర్డు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వం ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్ నుండి మినహాయింపు ఇస్తే తప్ప.. వాటికి అనుబంధ గుర్తింపు రాని పరిస్థితి ఏర్పడింది. సుమారు 70 వేలకు పైగా విద్యార్థులు ఆ కాలేజీల్లో చేరి ఉంటారని అంచనా వేస్తున్నారు అధికారులు. అయితే సెప్టెంబర్ 23న ఇంటర్ ఫస్టియర్ అడ్మిషన్ల గడువును బోర్డు పొడిగించిన విషయం తెలిసిందే. రూ.500 ఆలస్య రుసుముతో రెండో విడత అడ్మిషన్ల గడువుకు 30 వరకు అవకాశమిచ్చింది. అయితే 3 వందలకు పైగా కాలేజీల అనుబంధ గుర్తింపు పెండింగ్ లో వున్న దృష్ట్యా బోర్డు మరోసారి అడ్మిషన్లు గడువు పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. దీంతో కొందరు విద్యార్థులు ఊపిరి పీల్చుకున్నారు. ఈనెల 30వరకు బోర్డు అడ్మిషన్లకు డెడ్ లైన్ ఇవ్వడంతో విద్యార్థులు ఆందోళనకు గురయ్యారు. విద్యార్థుల పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని బోర్డు ఇప్పుడు మళ్లీ గడువును మరోసారి పొడిగించడంతో ఊపిరి పీల్చుకున్నారు. అయితే.. ప్రభుత్వ కాలేజీల్లో మాత్రం ఆలస్య రుసుము తీసుకోరు. కేవలం ప్రైవేట్ కాలేజీల్లో చేరేవారు మాత్రమే ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.కాగా.. ఇప్పటి వరకు రాష్ట్రంలోని ప్రభుత్వ కాలేజీల్లో జనరల్ కోర్సుల్లో 60,525 మంది, వొకేషనల్ కోర్సుల్లో 21,957 మంది చొప్పున మొత్తంగా 70వేలకు పైగా విద్యార్థులు ప్రవేశాలు పొందినట్లు విశ్వసనీయ సమాచారం.

# ఆకాశంలో అద్భుతం..

### ఇయ్యాల్టి నుంచి ఆకాశంలో రెండు చందమామలు



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 28: ఆకాశంలో నేటి నుంచి అద్భుతం చూడబోతున్నారు. అందరి మనసులు దోచేసే ఆ చందమామ ఆదివారం నుంచి మరో చందమామతో ఆకాశంలో కనువిందు చేయనుంది. దీనినే మినీ మూన్‌గా చెబుతారు. "సాధారణంగా భూ గురుత్వాకర్షణను తప్పించుకోలేక కొద్దికాలం ప్రదక్షిణ చేసే గ్రహ శకలాలను 'మినీ మూన్స్" అంటారు. ఇవి చిన్నగా ఉండటం, అతి వేగంగా కదలడం వల్ల వీటిని గుర్తించడం కష్టంగా ఉంటుందని ఖగోళ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇదిలా ఉంటే.. భూగోళం మినీ మూన్‌ని అనుభూతి చెందనుంది. ఆస్టరాయిడ్ 2024 పీటీఎస్ నేడు ఆదివారం 29 నుంచి నవంబర్ 25 వరకు మానవాళికి దర్శనమివ్వనుంది. అనంతరం భూ గురుత్వాకర్షణ శక్తి వల్ల కక్ష్య నుంచి వీడిపోతుంది. తర్వాత ఆ గ్రహశకలం తిరిగి అంతరిక్షంలోకి ఎగిరిపోతుందని చెబుతున్నారు. రెండో చంద్రుడుగా పిలుస్తున్న పీటీ5 గ్రహశకలం చాలా ఎత్తులో ఉంటుందంట. ఇది నేరుగా కంటికి కనిపించకపోయినా టెలిస్కోప్‌తో చూడవచ్చు. అర్జున ఆస్టరాయిడ్ బెల్ట్ నుంచి వచ్చిన ఈ గ్రహశకలం 33 అడుగులు, వెడల్పు 138 అడుగుల వరకు ఉంటుందని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. రష్యాలో 2013లో పేలిన గ్రహశకలం కన్నా ఇది పెద్దదని చెబుతున్నారు. కొందరు దీని వల్ల ఏదైనా ముప్పు పొంచి ఉందా? అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దీని పై ఆందోళన అవసరం లేదని సైంటిస్టులు చెబుతున్నారు. వీటి రాక సహజమేనని, ఇలాంటివి అనేకం భూ కక్ష్యలోకి వచ్చిపోతుంటాయన్నది నిపుణుల అభిప్రాయం.

## బీజేపీ నేతలతో జేపీ నడ్డా సమావేశం

### హాజరైన ఎంపీలు, ఎమ్మెల్యేలు కీలక నేతలు



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 28: బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తెలంగాణ లో పర్యటిస్తున్నారు. దేశ వ్యాప్తంగా బీజేపీ మెంబర్ షిప్ కార్యక్రమం ఉవ్వెత్తున కొనసాగుతుంది. ఈ క్రమంలో శనివారం హైదరాబాద్‌కు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా చేరుకొని.. తెలంగాణ ఎంపీలు, ఎమ్మెల్యేలు, కీలక నేతలతో సమావేశం అయ్యారు. పార్టీ సభ్యత్వ నమోదుపై నేతలతో జేపీ నడ్డా చర్చ చర్చించి రాష్ట్రంలో పార్టీ బలోపేతం, స్థానిక సంస్థల ఎన్నికలపై దిశానిర్దేశం చేశారు. అలాగే సభ్యత్వ నమోదును మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర నేతలకు ఆయన ఆదేశించినట్లు తెలుస్తోంది. కాగా అంతకు ముందు హైదరాబాద్ చేరుకున్న నడ్డాకు కేంద్ర మంత్రి బండి సంజయ్ బేగంపేట ఎయిర్ పోర్టులో ఆయనకు ఘన స్వాగతం పలికారు.

హైదరాబాద్, రాజన్న సిరిసిల్ల, మహబూబ్ నగర్, జనరల్

ఈ–పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాలి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

# పేదల కన్నీళ్లపై అభివృద్ధి చేయడం ఏంటి.. హరీష్ రావు..



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 28: పేదల కన్నీళ్లపై అభివృద్ధి చేయడం ఏంటని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ప్రశ్నించారు. ప్రభుత్వానికి పేదల ఆశీస్సులు ఉండాలని, వారి గోసలు ఉండకూడదని తెలిపారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ లీగల్ సెల్ ప్రతినిధులు, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి హరీష్ రావు హైడ్రా బాధితులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందం బాధితుల వద్దకు రానుందని తెలిపారు. హైడ్రా బాధితులంతా తమ కుటుంబ సభ్యులని, మీ కోసం తెలంగాణ భవన్ తలుపులు ఎప్పుడూ తెరిచి ఉంటాయన్నారు. మీరు ఎప్పుడైనా రావచ్చు, మీ వెంటే ఉంటారని భరోసా ఇచ్చారు. బాధితులకు రక్షణ కవచంలా ఉంటామన్నారు. బాధితులకు లీగల్ సెల్ అండగా ఉంటుందన్నారు. ప్రజలు అనారోగ్యం పాలైనప్పుడు పట్టించుకోవాలనే ఆలోచన ముఖ్యమంత్రికి లేదని విమర్శించారు. హైదరాబాద్ ప్రతిష్టను సీఎం రేవంత్ దెబ్బతీస్తున్నారన్నారు. అఖిలపక్ష సమావేశం నిర్వహించాకే మూసీపై ముందస్తుకు వెళ్లాలని డిమాండ్ చేశారు. కూకటపల్లిలో హైడ్రా బాధితుడు బుచ్చమ్మడిది ఆత్మహత్య కాదు, రేవంత్‌రెడ్డిది హత్య. ఇల్లు కట్టుకుని ముగ్గురు పిల్లలకు పెళ్లిళ్లు చేసిందని, ఆ ఇల్లు కూలితే పిల్లల భవిష్యత్తు ఏమవుతుందోనన్న బాధతో ఆమె ఆత్మహత్యకు పాల్పడిందన్నారు.





అంబర్ పేట మున్సిపల్ దవాఖానలో అధికారుల రివ్యూలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

## కార్పోరేటుకు దీటుగా అంబర్‌పేట మున్సిపల్ దవాఖాన

- రూ.5 కోట్ల 75 లక్షల వ్యయంతో 30 పడకల కొత్త భవనం
- వచ్చే మార్చి నెలలోగా అందుబాటులోకి పూర్తిస్థాయి వైద్య సేవలు:ఎమ్మెల్యే కాలేరు

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 28: కార్పోరేటు దవాఖానలకు దీటుగా అంబర్ పేట మున్సిపల్ కాలనీలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను తీర్చి దిద్దుతామని అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. ఇందుకు సంబంధించి రూ.5 కోట్ల 75 లక్షల నిధులు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. త్వరలో 30 పడకల కొత్త బిల్డింగ్ నిర్మాణ పనులు ప్రారంభించి వచ్చే యేడు మార్చి నెలలోగా భవన నిర్మాణ పనులు పూర్తి చేసి పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందుబాటులోకి తెస్తామని శనివారం అధికారులతో నిర్వహించిన రివ్యూలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ విజయ్ కుమార్, దవాఖాన ప్రధా వైద్యురాలు దాక్షాయని, ఏఎంహెచ్ వో హేమలత, ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఈఈ సునీత, డీఈలు జగదీష్, శివకుమార్, ఏఈ దీపక్ తో పాటు అంబర్ పేట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సిద్దార్థ్ ముదిరాజ్ తదితరులు ఉన్నారు.



దవాఖానలో ఉత్తమ సేవలు అందిస్తున్న ప్రధాన వైద్యురాలు దాక్షాయనిని శాలువాతో సన్మానిస్తున్న ఎమ్మెల్యే కాలేరు




గాంధీ జయంతి వేడుకల్లో భాగంగా జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న స్వచ్ఛ హీ సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం అంబర్ పేట మున్సిపల్ మైదానంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో ఏఎంహెచ్ వో హేమలతతో కలసి చెత్త వ్యర్థాలను శుభ్రం చేయిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్
– ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 28

# హైడ్రా బుల్డోజర్ కంటే.. ముందే నేనుంటా..

## అంబర్ పేట మూసీ నిర్వాసితులకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ భరోసా





గోల్నాక తులసీరాంనగర్ లంకలో మూసీ నిర్వాసితులకు భరోసా కల్పిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, లంక నిర్వాసితులతో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 28:** సీఎం రేవంత్ అనాలోచిత నిర్ణయాలతో పేదల జీవితాలతో ఆడుకుంటున్నారని అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం గోల్నాక డివిజన్ తులసీరాంనగర్ లంకలో అక్కడి మూసీ నిర్వాసితులతో ఆయన మాట్లాడారు. అంబర్ పేట మూసీ పరివాహక ప్రాంతాల్లోని నిర్వాసితులు హైడ్రా భయంతో పలువురు బాధితులు గుండె పోటుకు గురై దవాఖానల్లో చికిత్స పొందుతుండగా మరి కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.
కేసీఆర్ పాలనలో ప్రజలను ఇబ్బందిపెట్టలేదని గుర్తు చేశారు. పేదల ఇళ్లు కూల్చి మూసీపై పెద్ద భవనాలకు అనుమతి ఎలా ఇస్తామంటున్నారంటూ ప్రశ్నించారు. అందుకే బాధితులకు రక్షణ కవచంలాగా బీఆర్ఎస్ ఉంటుందని హామీ ఇచ్చారు. అంబర్ పేటలో హైడ్రా బుల్డోజర్ కు ముందే తానుంటానని బాధితులు ఎలాంటి భయాందోళనలకు గురి కావద్దని ఆయన భరోసా కల్పించారు. సామాన్య ప్రజలను ఇబ్బందులు పడుతుంటే చూస్తూ ఊరుకోబోమని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. భూ కబ్జాదారులకు, ల్యాండ్ మాఫియాలకు, పైరవీకారులకు అండగా ఉంటూ పేదలకు నిలువ నీడ లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ప్రభుత్వం మానవత్వం లేకుండా వ్యవహరిస్తోందని, పేదల ఇళ్లు కూలగొట్టి వారి బతుకుల్లో మట్టికొట్టే దుర్మార్గానికి ఒడిగట్టిందని ఎమ్మెల్యే కాలేరు ఆవేదన వ్యక్తం చేశారు.



బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శనివారం అంబర్‌పేట్ డివిజన్ న్యూపటేల్ నగర్ లో బూత్ నంబర్ 125లో బూత్ సభ్యులతో కలిసి ప్రజలకు పార్టీ సభ్యత్వం కల్పిస్తున్న బీజేపీ నేత యశ్వంత్.. వెంట స్థానిక నాయకులు లతీష్, వంశీ కృష్ణ తదితరులు ఉన్నారు.
– ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 28

## ప్రభుత్వ బడుల విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ



ఇయ్యాల్టి న్యూస్, హనుమకొండ, సెప్టెంబర్ 28: వరంగల్ గిర్మాజీపేట, కొత్తవాడ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థిని విద్యారులకు " ఏ .జె. పెడల్స్ "సంస్థ ఆద్వర్యం లో సేవా కార్యక్రమం నిర్వహించారు. దాతలు చకిలం అవినాష్ , వై జయంత్ సహకారంతో శనివారం ఆయా పాఠశాలల్లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అధితిగా మట్టేవాడ పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ టి. గోపి హాజరై విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సి.ఐ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులు ఆర్థికపరంగా పేదలే కానీ, మేదస్సులో ఎంతో ధనికులని అన్నారు. అన్ని అవసరాలు,సౌకర్యాలు కల్పిస్తే సమాజాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేవారు వీరేనని ఆయన అన్నారు. ఎందరో మహానుభావులు ప్రభుత్వ పాఠశాలలో చదివే గొప్ప గొప్ప స్థానాలకు ఎదిగారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం పి. నాగమణి. ఎం. భూపాల్ .బుచ్చి రెడ్డి. సరోజినీ దేవి. జే.రాజు, మహమ్మద్ అప్సర్, రమాదేవి , సంపత్ కుమార్, శకుంతల దేవి, జ్యోతి, ఉమాదేవి, రమాదేవి, సురేష్ తదితరులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లర్ అధ్యక్షుడిని సన్మానించిన రాజనాల



ఇయ్యాల్టి న్యూస్, హనుమకొండ, సెప్టెంబర్ 28 : హనుమ కొండ రైస్ మిల్లర్ జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పెద్ది ప్రవీణ్ కుమార్ గౌడ్ ను గ్రేటర్ వరంగల్ వర్కింగ్ ప్రసిడెంట్ రాజనాల శ్రీహరి, కుమారు వాసుగౌడ్ లు శనివారం ఆయన కార్యాలయం లో ఘనంగా సన్మానిచ్చారు.ఈ సందర్భంగా రాజనాల మాట్లాడుతూ.. విద్యావంతునిగా, వ్యాపార వేతగా , క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సేవలు అందిస్తున్న పెద్ది ప్రవీణ్ కుమార్ గౌడ్ ను రైస్ మిల్లర్ అధ్యక్షునిగా ఏకగ్రీవం గా ఎన్నుకోవడం అభినందనీమని అన్నారు.

# ఫ్యామిలీ డిజిటల్ కార్డులో మహిళే యజమాని..

## అక్టోబరు 3 నుంచి పైలెట్ ప్రాజెక్టు: సీఎం రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ప్రయోజనకరంగా ఉండే అంశాలను స్వీకరించాలన్నారు. ప్రజల నుంచి బ్యాంకు ఖాతాలు, పాన్ కార్డుల వంటి అనవసర సమాచారం సేకరించాల్సిన పని లేదని సీఎం రేవంత్ సూచించారు.

**పూర్తి అంశాలతో సమగ్ర జాబితా**

ప్రతి శాసనసభ నియోజకవర్గం పరిధిలో పైలెట్ ప్రాజెక్టుగా రెండు ప్రాంతాల్లో డిజిటల్ కార్డులకు సమచారం సేకరించనున్నారు. డిజిటల్ కార్డుల్లో ఏయే వివరాలు పొందుపర్చాలి, అప్‌డేట్‌కు సంబంధించిన వివరాలను నివేదిక రూపంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనరసింహలతో కూడిన మంత్రివర్గ ఉప సంఘానికి ఆదివారం సాయంత్రంలోగా అందజేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కేబినెట్ సబ్ కమిటీ సూచనల మేరకు డిజిటల్ కార్డుల్లో జత చేయాల్సిన, తొలగించాల్సిన అంశాలతో సమగ్ర జాబితా రూపొందించనున్నారు. ఏ తప్పిదాలు లేకుండా చూడాలని సీఎం రేవంత్ హెచ్చరించారు. ఈ సమీక్షలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనరసింహ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి, సీఎం ప్రిన్సిపల్ కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మరోసారి నల్లగొండ నుంచే ఉద్యమానికి సిద్ధమవుతున్న గులాబీ దళం

## కారుపార్టీ కొత్త వ్యూహం ఏందంటే..?

(మొదటి పేజీ తరువాయి)

హరీష్ రావు, జగదీశ్ రెడ్డిలు ప్రభుత్వంపై విరుచుకు పడుతున్నారు. హైదరాబాద్ జంట నగరాల పరిధిలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా హైడ్రాను అమలు చేసే అవకాశం ఉందంటూ బీఆర్ఎస్ ప్రజల్లోకి వెళ్లాలని భావిస్తోంది. హైడ్రాను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజా వ్యతిరేకతను పార్టీకి అనుకూలంగా మలుచుచుకోవాలని బీఆర్ఎస్ భావిస్తోందట. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రభుత్వ వైఫల్యాలు, మంత్రుల వ్యవహార శైలి, అవినీతి, అరాచకాలు, ప్రజల్లో వ్యతిరేకతపై పోరాటాలతోపాటు బీఆర్ఎస్ కేడర్‌లో జోష్ నింపే దిశగా ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ దిశానిర్ధేశం చేశారు. ఇటీవల హైదరాబాద్‌లో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి నివాసంలో జరిగిన ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ ముఖ్య నేతల సమావేశం జరిగింది. త్వరలో క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని బీఆర్ఎస్ భావిస్తోంది. అన్ని జిల్లాల నుంచి మంత్రుల అవినీతి, అరాచకాల వివరాలను సేకరిస్తోంది. అధికార దర్పం, అహంకారంతో మంత్రులు విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతున్నట్లు బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అరాచకాలపై త్వరలోనే జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో పర్యటించి ప్రజలకు వివరించాలని బీఆర్ఎస్ యోచిస్తుందట. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని భావిస్తున్నా.. బీఆర్ఎస్.. నల్లగొండ నుంచి సమర శంఖం పూరించాలని భావిస్తోంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నల్గొండ జిల్లాలో మళ్లీ ఫ్లోరోసిస్ భూతం తెరపైకి వచ్చిందన్న విషయాన్ని ప్రజలకు వివరించే ప్రయత్నం చేయాలని గులాబీ పెద్దలు క్యాడర్ కు సూచిస్తున్నారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్ని అంశాల్లో అడ్డగోలుగా వ్యవహరిస్తుండటంతో వారిపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని బీఆర్ఎస్ భావిస్తోంది. కాంగ్రెస్ కు కంచుకోటగా ఉన్న ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి ప్రభుత్వంపై సమరానికి శ్రీకారం చుట్టాలని గులాబీ అధినేత భావిస్తున్నారట. నియోజకవర్గం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా నల్లగొండ నుండి గులాబీ అధినేత కేసీఆర్ కానీ, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేపట్టాలని జిల్లా నేతలు కోరుతున్నారు. ప్రభుత్వంపై యుద్ధం చేస్తూనే మరోవైపు పార్టీ బలోపేతంపై దృష్టి సారించింది. జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 11 నుండి కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఉమ్మడి జిల్లాలో ఒంటరి పోరు సాగిస్తున్న మాజీ మంత్రి జగదీశ్ రెడ్డికి మద్దతుగా పార్టీని బలోపేతం చేయాలని నిర్ణయించారు. పార్టీ క్యాడర్‌కు భరోసానిస్తూ మరింత బలోపేతం చేసేలా కార్యాచరణ చేపట్టాలని నిర్ణయించింది. రానున్న కాలంలో ప్రభుత్వంపై ప్రజల్లో మరింత వ్యతిరేకత రావడం ఖాయమని, అందుకు అనుగుణంగా పార్టీ కార్యాచరణను సిద్ధం చేసుకోవాలని బీఆర్ఎస్ భావిస్తోందట.

## భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలి




ఇయ్యాల్టి న్యూస్, హనుమకొండ, సెప్టెంబర్ 28: భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) హన్మకొండ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్ అన్నారు. శనివారం భగత్ సింగ్ 117 వ జయంతి సందర్భంగా డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాకజి కాలనీలోని జీవన్ బ్లేడ్ బ్యాంక్ లో రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదానం శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన ప్రతిఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శివరాత్రి కరుణాకర్, సతీష్, డీవైఎఫ్ఐ మాజీ నాయకులు ఎన్నాం వేంకటేశ్వర్లు, పల్లకొండ శ్రీకాంత్, రంజిత్, రాధిక, ఉమా, మురళి, ప్రశాంత్, అరవింద్, శ్రావణి, పద్మ తదితరులు పాల్గొన్నారు

## భగత్‌సింగ్ సదా స్ఫూర్తి ప్రదాత


### మాదిరి పృథ్వీరాజ్




ఇయ్యాల్టి న్యూస్, పటాన్ చెరు, సెప్టెంబర్ 28:క్షమాభిక్ష కోసం ఉత్తరాల మీద ఉత్తరాలు రాసి జైలు నుంచి బయటకు వచ్చిన నాటి దేశభక్తులు కొందరైతే.. క్షమాభిక్ష అవకాశమున్నా తిరస్కరించి ఉరి కొయ్యను ముద్దాడిన విప్లవ యోధుడు భగత్‌సింగ్ అని పటాన్ చెరు ఎండిఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్, బీఆర్ఎస్ నాయకుడు మాదిరి పృథ్వీరాజ్ అన్నారు. శనివారం . భగత్ సింగ్ జయంతి సందర్భంగా పటాన్ చెరులోని ఎండిఆర్ ఫౌండేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భగత్ సింగ్ చిత్రపటం వద్ద ఆయన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చందు , సంతోష్, ప్రెసిడెంట్ మధు తో పాటు ఎండిఆర్ యువసేన సభ్యులు ఉన్నారు..

# తిరుమలలో సిట్ బృందం పర్యటన..

## శ్రీవారిని దర్శించుకున్న సభ్యులు



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, సెప్టెంబర్ 28: తిరుమలలో శ్రీవారిని సిట్ బృందం చీఫ్ సర్వశ్రేష్ఠ త్రిపాఠి శనివారం దర్శించుకున్నారు. విజయవాడ నుంచి బయలు దేరిన ఆయన తిరుపతికి వెళ్లి అక్కడి నుంచి తిరుమలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్ద ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ సమీపంలో తయారవుతున్న లడ్డూల తయారీని , వాడుతున్న సరుకులను చీఫ్ త్రిపాఠి పరిశీలించారు. ఆయన వెంట సభ్యులు సీతారామారావు, నారాయణ స్వామి తదితరులున్నారు. సాయంత్రం టీటీడీ ఈవోతో శ్యామలారావును కలిసి వివరాలు తెలుసుకోనున్నారు. తిరుమల లడ్డూ తయారిలో ఉపయోగించే నెయ్యిలో కల్తీ జరిగిందని ఆరోపిస్తూ ఆందోళనను జరుగుతున్న కల్తీ వ్యవహారాన్ని తేల్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు దర్యాప్తు కోసం సిట్ బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ బృందం ఇచ్చే నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని సీఎం స్పష్టం చేశారు.

నేషనల్, ఇంటర్నేషనల్ , క్రైం, వైరల్ న్యూస్

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

ఆదివారం 29 సెప్టెంబర్ 2024



### అయోధ్య రామమందిర ప్రారంభం "డ్యాన్స్" ఈవెంట్..

# రాహుల్ గాంధీ వివాదాస్పద వ్యాఖ్యలు..



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, సెప్టెంబర్ 28: అయోధ్య రామమందిర ప్రారంభోత్సవ కార్యక్రమం "నాచ్ గానా( సాంగ్స్-డ్యాన్స్)" కార్యక్రమం అని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. బీజేపీ ఈ వ్యాఖ్యలపై విరుచుకుపడుతోంది. రాహుల్ గాంధీ ఇతర మతాలపై ఇలాంటి వ్యాఖ్యలు చేసే దమ్ము ఉందా.?? అని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా ప్రశ్నించారు. "రాహుల్ కుటుంబం రాముడి ఉనికిని, రామమందిరాన్ని తిరస్కరించింది. అతని ప్రభుత్వం హిందువులపై భీభత్సాన్ని సృష్టించింది. ఇప్పుడు అతను ద్వారకా పూజను నాటకంగా అభివర్ణించాడు." అని ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. రామమందిర నిర్వాహకులు అట్టడుగు వర్గాలకు చెందినవారి కన్నా ప్రముఖులకు ఆహ్వానాలు అందించడానికే ప్రాధాన్యత ఇచ్చారని రాహుల్ గాంధీ అన్నారు. రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ మండిపడింది. కాంగ్రెస్ నేత హిందువుల్ని పదేపదే అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. "చాలా మంది సెలబ్రెటీలను ఆహ్వానించారు, అమితాబ్ బచ్చన్, అదానీ, అంబానీలకు ఫోన్ చేశారు. కానీ ఒక్క కూలీని కూడా పిలవలేదు. ఎవరైనా రైతు, కూలీని చూశారా..? అక్కడ డ్యాన్స్ జరుగుతోంది" అని రాహుల్ గాంధీ అన్నారు.


## సర్జికల్ స్ట్రైక్స్‌తో ఉగ్రవాదానికి బుద్ధి చెప్పాం...

### జమ్మూకాశ్మీర్ ఎన్నికల ప్రచారంలో మోదీ వ్యాఖ్య



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 28: ఉగ్రవాదం మార్గదర్శకులకు సర్జికల్ స్ట్రైక్స్‌తో బుద్ధి చెప్పామని ప్రధాని మోదీ అన్నారు. జమ్మూకాశ్మీర్‌లో మూడో విడత లో జరిగే నియోజకవర్గాల్లో శనివారం ప్రధాని మోదీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడారు. సర్జికల్ స్ట్రైక్స్‌తో శత్రుదేశాలకు భయం పుట్టించామని.. మళ్లీ ఏదైనా దుశ్చర్యకు పాల్పడితే దెబ్బలు తగులుతాయని అర్థం చేసుకున్నారని ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. 2016లో సర్జికల్ స్ట్రైక్‌తో శత్రు భూభాగంలో దాడి చేయగల కొత్త భారత్‌ను ప్రపంచానికి చాటి చెప్పిందని ప్రధాని అన్నారు. 2016, సెప్టెంబర్ 18న జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా సర్జికల్ స్ట్రైక్స్ జరిగినట్లు గుర్తుచేవారు. ఈ చర్యతో శత్రు దేశం భయపడిందన్నారు. ఏదైనా తీవ్రమైన పని చేస్తే.. భారత్ దెబ్బ తట్టుకోలేమని శత్రు దేశం భావించిందని తెలిపారు. సర్జికల్ స్ట్రైక్స్ జరిగినట్లుగా రుజువు కావాలని కోరినందుకు కాంగ్రెస్‌ను ప్రజలు ఎప్పటికీ క్షమించలేరని ప్రధాని అన్నారు. జమ్మూకాశ్మీర్ ప్రజలు ఎన్‌సీ, పీడీపీ, కాంగ్రెస్ కుటుంబాలతో విసిగిపోయారన్నారు. ఇక్కడ ప్రజలు అవినీతి పార్టీలను కోరుకోవని చెప్పారు. ప్రజలు శాంతిని కోరుకుంటున్నారన తెలిపారు. పిల్లల మంచి భవిష్యత్ కోసం బీజేపీని గెలిపించాలని కోరారు. రెండు దశల్లో జరిగిన పోలింగ్‌లో బీజేపీకే ఓటు వేశారన్నారు. భారీ మెజార్టీతో బీజేపీ గెలవబోతుందని స్పష్టం చేశారు. అక్టోబర్ 12 విజయదశమి ఘనంగా జరుపుకోవాలంటే బీజేపీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. జమ్మూ ప్రాంతంలోని ప్రజలపై ఉన్న చారిత్రక వివక్షను తొలగించేందుకు బీజేపీ కట్టుబడి ఉందన్నారు. బీజేపీ పాలనలో జమ్మూకాశ్మీర్ ఎంతగానో అభివృద్ధి చెందిందని వెల్లడించారు.

## అక్రమ వలసలపై కమలా హారిస్ కీలక వ్యాఖ్యలు..



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 28: ఈ ఏడాది నవంబర్‌లో జరగనున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్, కమలాహారిస్ పోటాపోటీగా ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అరిజోనాలోని డగ్లస్‌కు చెందిన యూఎస్- మెక్సికో సరిహద్దు ప్రాంతాన్ని డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలాహారిస్ సందర్శించారు. ప్రజలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ.. దేశంలోకి అక్రమ వలసలను నివారించేందుకు అమెరికా సరిహద్దుల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేస్తానని కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా ఇమిగ్రేషన్ వ్యవస్థను మరింత పటిష్టం చేస్తాని చెప్పింది. ఎన్నోఏళ్లుగా యూఎస్‌లో నివాసముంటున్న ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేని వలసదారులకు పౌరసత్వం కల్పించడంతో పాటు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కమలా హారిస్ వెల్లడించారు.

## విమానంలో యూకే జంట పాడుపని.. షాకైన ప్రయాణికులు



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 28: నేటి యువతకు బొత్తిగా భయం లేకుండా పోతుంది. నలుగురు చూస్తున్నారా? ఇంకిత జ్ఞానం లేకుండా ప్రవర్తిస్తున్నారు. పబ్లిక్‌గానే జుగుప్సాకరంగా ప్రవర్తిస్తున్నారు. ఇటీవల హైదరాబాద్‌లో ఓ జంట బైక్‌పై వెళ్తూ ముద్దుల్లో మునిగిపోయారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. ఇలా జంటలు ఈ మధ్య రెచ్చిపోయి ప్రవర్తిస్తున్నారు. ఇలా రోడ్లపై కొన్ని జంటలు ఇలా చేస్తుంటే.. ఓ జంట ఏకంగా విమానంలోనే లైంగిక చర్యలకు పాల్పడింది. సహా ప్రయాణికులు ఉన్నారన్న భయం ఏ మాత్రం లేకుండా శృంగారంలో మునిగిపోయారు. యూకేకు చెందిన బ్రాడ్లీ స్మిత్ (22), ఆంటోనియా(20) ఇద్దరూ స్పెయిన్‌లోని టెనెరిఫ్‌లో గడిపేందుకు వెళ్లారు. మార్చి 3న స్పెయిన్ నుంచి బ్రిస్టల్‌కు ఈజీజెట్ విమానంలో బయల్దేరారు. ఫ్లైట్‌లో బ్రాడ్లీ స్మిత్‌కు ఆంటోనియాకు సీట్లు పక్కపక్కనే వచ్చాయి. పక్కనే మరో ప్రయాణికుడు ఉన్నాడు. వారి వెనుక సీటులో తల్లి, కూతురు ఉన్నారు. ఉదయం 7 గంటల ప్రాంతంలో బ్రాడ్లీ స్మిత్, ఆంటోనియా ఇద్దరూ లైంగిక చర్యకు దిగారు. ఎవరికి కనిపించకుండా పెద్ద దుస్తులను కప్పి శృంగారంలో పాల్గొన్నారు. పక్క సీటులో కూర్చున్న వ్యక్తికి అనుమానం వచ్చి చూడగా జంట లైంగిక చర్యలో ఉండడం చూసి షాక్ అయ్యాడు. వెనుక సీటులో ఉన్న తల్లికూతురు కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ప్రయాణికులు విమాన సిబ్బందికి తెలియజేశారు. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ఈ ఘటన చోటుచేసుకుంది. ల్యాండింగ్ చేసిన తర్వాత జంటను విమాన సిబ్బంది పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. ఇటీవల జంటను న్యాయస్థానం ముందు హాజరుపరిచారు. విచారణలో కోర్టు ముందు జంట నేరాన్ని అంగీకరించారు. విమానంలో లైంగిక చర్యకు పాల్పడినట్లు ఇద్దరూ ఒప్పుకున్నారు. జంటకు వ్యతిరేకంగా ముగ్గురు వ్యక్తులు సాక్ష్యం ఇచ్చారు. పబ్లిక్ ప్లేస్‌లో లైంగిక చర్యకు పాల్పడినందుకు కోర్టు శిక్ష విధించింది. ముగ్గురు సాక్షులకు ఒక్కొక్కరికి 100 పౌండ్లు (సుమారు రూ. 11,000) పరిహారంగా చెల్లించాలని ఆదేశించింది. అదనంగా బ్రాడ్లీకి 300 గంటలు, ఆంటోనియాకు 270 గంటలు సమాజ సేవను చేయాలని తీర్పు వెల్లడించింది. న్యాయమూర్తి లిన్నే మాథ్యూస్ ఈ జంటకు శిక్ష విధించారు. విమానంలో తప్పుడుగా ప్రవర్తించినందుకు జడ్జి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పెళ్లి చూపులకని వచ్చాడు..వెళ్లేటప్పుడు ఏం చేశాడంటే..?



ఇయ్యాల్టి న్యూస్, క్రైం, సెప్టెంబర్ 28:పెళ్లి చూపులకు వచ్చి ఇంటికే కన్నం వేశాడు ఓ ఘనుడు.. పార్వతీపురం మన్యం జిల్లాలో జరిగిన ఈ ఘటన ఆసక్తి రేపింది. పార్వతీపురం మండలం పెద్ద బొండపల్లిలో కంది మణమ్మ అనే మహిళకు కుమార్తె హెప్సిబా, కుమారుడు ప్రవీణ్ కుమార్ ఉన్నారు. బోండపల్లిలో మణమ్మ రేషన్ షాప్ డీలర్ గా ఉంది. అయితే, జులై 26 వ తేదీన ఈమె సమీప బంధువులు అయిన దేవబత్తుల ధనలక్ష్మి, ఇద్దరు కుమారులు దేవబత్తుల లక్ష్మణ్, నాగమహేష్, కుమార్తె దేవీలు రాజమండ్రి నుంచి మణమ్మ ఇంటికి వచ్చారు. అలా వచ్చిన తరువాత మణమ్మ కుమార్తె హెప్సిబాను తన కుమారుడు లక్ష్మణ్ కు ఇవ్వాలని అడిగింది దేవబత్తుల ధనలక్ష్మి. దగ్గర బంధువులు కావడంతో అమ్మాయి, అబ్బాయి కోసం ఇరు కుటుంబాలు కొంతసేపు ముచ్చటించుకున్నారు. అమ్మాయి, అబ్బాయిలు ఇద్దరు ఒకరినొకరు చూసుకున్నారు. ఆ తరువాత ఇరు కుటుంబాలు పెళ్లి సంబంధం పై ఒక అభిప్రాయానికి వచ్చారు. మరొకసారి కూర్చొని పెళ్లి కోసం మాట్లాడుకుందామని ఒక నిర్ణయానికి వచ్చారు.అయితే.. ఆ సమయంలోనే మణమ్మ తన వద్ద బంగారంతో పాటు తన కుమార్తెకు ఉన్న బంగారాన్ని కూడా ధనలక్ష్మి కుటుంబానికి చూపించి ఒక టేబుల్ డ్రాయర్ లో పెట్టింది. ఇక రాత్రి కావడంతో అక్కడ నుంచి ధనలక్ష్మి కుటుంబం అంతా మరొక బంధువుల ఇంటికి వెళ్లి అందరూ అక్కడే నిద్రపోయారు. ఆ మరుసటి రోజు ఉదయాన్నే ఆరు గంటలకు దేవబత్తుల లక్ష్మణ్, నాగ మహేష్ లు ఇద్దరూ తిరిగి మణమ్మ ఇంటికి చేరుకొని అక్కడే స్నానాలు చేసుకొని మణమ్మ ఇంట్లో ఉన్న తమ లగేజ్ సర్దుకొని అక్కడ నుంచి తమ సొంత ఊరు అయిన రాజమండ్రి వెళ్లిపోయారు. వారిద్దరూ వెళ్లిన కొంతసేపటికి టేబుల్ డ్రాయర్ చెక్ చేసుకునే సరికి అందులో సుమారు ఐదు లక్షల విలువైన బంగారం, డబ్బు కనిపించలేదు. దీంతో వెంటనే అనుమానం వచ్చి లక్ష్మణ్ ను ఫోన్ లో అడగగా తనకేమి తెలియదని బుకాయించాడు. దీంతో చేసేది లేక పోలీసులకు ఫిర్యాదు చేసింది మణమ్మ.రంగంలోకి దిగి ముమ్మర దర్యాప్తు చేసిన పోలీసులకు ఖంగు తినే వాస్తవాలు తెలిశాయి. పెళ్లి సంబంధానికి వచ్చిన పెళ్ళికొడుకు అయిన దేవబత్తుల లక్ష్మణ్ పాత నేరస్తుడు అని తెలిసింది. గతంలో రాజమండ్రిలో మూడు దొంగతనం కేసులు ఉన్నాయని, వాటిలో ఒకటి దొంగతనం కోసం హత్య చేసిన కేసు కూడా ఉందని తేలింది. దీంతో లక్ష్మణ్ మణమ్మ ఇంట్లో దొంగతనానికి పాల్పడినట్లు అనుమానించి ఆ దిశగా దర్యాప్తు చేశారు పోలీసులు. ఎట్టకేలకు లక్ష్మణ్ ను అదుపులోకి తీసుకొని తమదైన శైలిలో విచారించగా నిజం ఒప్పుకొని దొంగిలించిన బంగారం అంతా పోలీసులకు ఇచ్చాడు. దీంతో మణమ్మ ఊపిరి పీల్చుకుంది. పెళ్లి చూపులకు వచ్చి ఇంత ఘాతుకానికి పాల్పడ్డటమే మంచిది అయిందని, లేకపోతే తెలియక తమ పిల్లనిస్తే జీవితం నాశనం అయ్యేదని మణమ్మ పేర్కొంది..


### 'హవ్వా.. బడిలో పాడు పనులు'

## సర్కార్ బడిలో మద్యం సేవిస్తూ, బార్ డ్యాన్సర్లతో గలీజు డ్యాన్సులు..?



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 28:బడికి వచ్చిన పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి, వారి భవిహ్యత్తుకు బాటలు వేయాల్సిన చోట కొందరు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ్డారు. ఏకంగా స్కూల్లోనే అశ్లీల నృత్యాలు చేస్తూ మద్యం తాగుతూ, బార్ డ్యాన్సర్లతో కలిసి అసభ్యకరంగా డ్యాన్సులు చేశారు. ఈ షాకింగ్ ఘటన బీహార్‌లోని సహర్సాలోని ఒక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.బీహార్‌లోని సహర్సాలోని జలాయ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు పెళ్లి వేడుకల నేపథ్యంలో కొందరు వ్యక్తులు బ్యాండు, నలుగురు బార్ డ్యాన్సర్లను తీసుకొచ్చారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు తీసుకొచ్చి తాగి డ్యాన్సులు చేశారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలో.. నలుగురు మహిళలు భోజ్‌పురి పాటలకు అసభ్యకరంగా డ్యాన్స్ చేయడం కనిపిస్తుంది. ఆ మహిళల చుట్టూ కొందరు వ్యక్తులు చేరి, మద్యం తాగుతూ వారితో కలిసి డ్యాన్స్ చేయడం వీడియోలో చూడొచ్చు. సెప్టెంబరు 24 రాత్రి జరిగిన ఈ సంఘటన స్థానికులకు తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించింది. పిల్లలకు చదువు చెప్పడానికి ఉద్దేశించిన పాఠశాల మైదానంలో ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు ఎలా నిర్వహిస్తారంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. పాఠశాలలో ఇటువంటి వేడుకలను ఎలా అనుమతించారో సమాధానం చెప్పాలని విద్యాశాఖను సైతం ప్రశ్నిస్తున్నారు. మరోవైపుఈ కార్యక్రమానికి తాము ఎలాంటి అనుమతి ఇవ్వలేదని జలాయి పోలీసులు తెలిపారు. సామాజిక మాద్యమాల్లో వైరల్ అయిన వీడియో తమ దృష్టికి వచ్చిందని, దీనిపై విచారణ జరుపుతున్నామని పోలీసులు మీడియాకు తెలిపారు. దర్యాప్తు జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పెళ్లి బరాత్‌లో భాగంగా కొందరు వ్యక్తులు పాఠశాలలో బస చేసి, వినోదం కోసం ఇలా చేసినట్లు పోలీసులు తెలిపారు.

## ఛీ ఛీ... పచ్చి మిర్చీతో వెరైటీ ఐస్ క్రీమ్ అంట... ఇలా కూడా చేస్తారా..!




ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 28:ఐస్ క్రీమ్ పేరు వింటే చాలు పిల్లల పెద్దలు అనే తేడా లేకుండా తినడానికి ఇష్టపడతారు. పెళ్ళిళ్ళు, ఫంక్షన్లు ఎ సందర్భంలోనైనా ఎన్ని రకాల ఆహారపదార్థాలు తిన్నా చివరిగా చల్ల చల్లగా ఐస్‌క్రీమ్ తినడానికి ఇష్టపడతారు. మారిన కాలంతో పాటు ఐస్ క్రీమ్ లలో కూడా అనేక మార్పులు వచ్చాయి. వనిల్లా, చాక్లెట్, ఫ్రూట్ నట్ , సీతాఫలం , స్ట్రాబెర్రీలు వంటి అనేక రకాల ఐస్ క్రీమ్ లు మార్కెట్ లో సందడి చేస్తున్నాయి. చల్లటి డెజర్ట్ ఐస్‌క్రీమ్ ప్రియులను ఆస్వాదిస్తున్నారు. అయితే ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఒక ఐస్ క్రీమ్ ని చూస్తే ఎవరైనా షాక్ తింటారు. అదే పచ్చి మిరపకాయలతో తయారు చేసిన ఐస్‌క్రీమ్ రోల్. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది.చిల్లీ ఐస్ క్రీమ్ అసలు ఊహకు కూడా అందని ఓ కాంబినేషన్. ఒక వ్యక్తి కొన్ని పచ్చి మిరపకాయలను తరిగి అందులో పాలు కలుపుతూ ఐస్ క్రీమ్ డెజర్ట్ ను తయారు చేస్తున్నట్లు వీడియో చూపించింది. ఐస్ క్రీమ్ తయారీలో ఒక వ్యక్తి పచ్చి మిర్చిని ముక్కలుగా కట్ చేసి.. దానికి కొన్ని ఆకుపచ్చ సాస్ జోడించాడు. వాటిని పచ్చి మిరపకాయ చట్నీలా తయారు చేసి ఆపై అందులో కొంచెం పాలు పోసి, మిల్క్ ఐస్ క్రీం టచ్ ఇచ్చాడు. అనంతరం ఆ మిశ్రమాన్ని పదే పదే మిక్స్ చేశాడు. ఈ మిశ్రమాన్ని మెత్తగా.. కలుపుతూ గుజ్జుగా చేశాడు. తాను అనుకున్న స్టేజ్ కు ఆ మిశ్రమం చేరుకోగానే ఆ మిశ్రమాన్ని పల్చగా చేసి.. ఆపై దానిని ముక్కలుగా కట్ చేసి రోల్‌గా చుట్టి ఒక ప్లేట్ లో పేర్చాడు.ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియోను అప్‌లోడ్ చేసిన ఫుడ్ బ్లాగర్ భార్గవ్ చెల్లీ మాట్లాడుతూ ఐస్‌క్రీమ్ కి న్యాయం చేశానని అని అన్నాడు. ఈ వీడియో ఇప్పటికే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో వైరల్‌గా మారింది. 10 మిలియన్లకు పైగా వ్యూస్ ని సొంతం చేసుకుంది. ఆ అసాధారణ ఐస్‌క్రీమ్ ఫ్లేవర్ గురించి తెలుసుకున్న నెటిజన్‌లు రకరకాలుగా స్పందించారు. ఈ డెజర్ట్ ని తయారు చేసిన ఈ అన్నపై కేసు పెట్టండి%% మేము దీనిని సహించలేకపోతున్నాం అని ఒకరు కామెంట్ చేశారు. ఇదేమి ఖర్మ అంటూ మరొకరు పచ్చి మిర్చి ఐస్ క్రీమ్ పై తమ నిరసనను వ్యక్తం చేశారు.

## సునీతా విలియమ్స్‌ని భూమి మీద తీసుకువచ్చేందుకు రెస్క్యూ మిషన్ ప్రారంభం..



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 28 : నాసా శాస్త్రవేత్తలు సునీతా విలియమ్స్, బారీ విల్మోర్‌ని అంతరిక్షం నుంచి భూమి మీదకు తీసుకువచ్చేందుకు రెస్క్యూ మిషన్‌ని నాసా ప్రారంభించేందుకు సిద్ధమైంది. శనివారం నుంచే ఈ మిషన్ ప్రారంభమైంది. జూన్ నెలలో బోయింగ్ స్టార్ లైనర్ స్పేస్ క్యాప్సూల్‌లో వీరిద్దరు అంతరిక్షంలోని "అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం(ఐఎస్ఎస్)" వద్దకు వెళ్లారు. అయితే, స్టార్ లైనర్‌లో హీలియం లీకేజీలు, థ్రస్టర్లలో వైఫల్యం వంటి కారణాలతో దాంట్లో తిరిగి భూమి పైకి రావడం ప్రమాదమని భావించిన శాస్త్రవేత్తలు, వారు లేకుండానే స్టార్ లైనర్ భూమి మీదకు తీసుకువచ్చారు.వీరిని స్పేస్ ఎక్స్‌కి చెందిన వ్యోమనౌక క్రూ-9 ద్వారా భూమి మీదకు తీసుకురాబోతున్నారు. క్రూ-9 మిషన్ కోసం ఫ్లోరిడాలోని కేప్ కెనావెరల్ స్పేస్ ఫోర్స్ స్టేషన్ నుంచి వ్యోమనౌక వెళ్లేందుకు సిద్ధమైంది. అన్ని ప్రణాళిక ప్రకారం జరిగితే, సిబ్బంది సెప్టెంబర్ 29 సాయంత్రం 5.30 గంటలకు అంతరిక్షంలోకి వెళ్లబోతోంది. ఈ క్రూ-9లో నాసా కమాండర్ నిక్ హేగ్, రష్యా రోస్కోస్మోస్ నుంచి అలెగ్జాండర్ గుర్బునోవ్ ఉన్నారు. స్పేస్ ఎక్స్ క్రూ డ్రాగన్ క్యాప్సూల్ ద్వారా నలుగురు వ్యోమగాములు ప్రయాణించేందుకు వీలుగా ఉంటుంది. జూన్ 6 నుంచి ఐఎస్ఎస్‌లో చిక్కుకుపోయిన బారీ విల్మోర్, సునీతా విలియమ్స్ ఇందులో తిరిగి రావడానికి రెండు సీట్లు ఖాళీగా ఉంటాయి. ప్రస్తుతం వీరిద్దరు ఐఎస్ఎస్‌లో పార్క్ చేయబడిన క్రూ-8లో ఉన్నారు. క్రూ-9 వచ్చిన తర్వాత వీరిద్దరు ఇందులోకి వెళ్తారు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
04
ఆదివారం 29 సెప్టెంబర్ 2024

చూసి ముర్వాలే

## ఐఫా అవార్డు అందుకున్న విజేతలు వీరే!





ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 28: ఇండియన్ సినీ పరిశ్రమలో ప్రతిష్ఠాత్మకంగా భావించే ఐఫా -2024 అవార్డుల వేడుక యూఏఈ రాజధాని అబుదాబి వేదికగా శనివారం అట్టహాసంగా జరిగింది. ఈ ఈవెంట్‌లో బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్, కోలీవుడ్ నుంచి నటులు హాజరై సందడి చేశారు. ముఖ్యంగా మెగాస్టార్ చిరంజీవి, ఏఆర్ రెహమన్, వెంకటేశ్, బాలకృష్ణ, సమంత, రానా తదితరులు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచారు. ఇక ఈ వేడుకల్లో మెగాస్టార్ చిరంజీవి మరో ప్రతిష్ఠాత్మక అవార్డును కైవసం చేసుకున్నారు. ఐఫా 2024కు గాను ఔట్ స్టాండింగ్ అచీవ్‌మెంట్ ఇన్ ఇండియన్ సినిమా అవార్డును మెగాస్టార్ అందుకున్నారు. బాలీవుడ్ దిగ్గజం లిరిక్ రైటర్ జావేద్ అక్తర్ చేతుల మీదుగా మెగాస్టార్ ఈ అవార్డును అందుకున్నారు. కోలీవుడ్ దిగ్గజం మణిరత్నం దర్శకత్వంలో వచ్చిన పొన్నియిన్ సెల్వన్ చిత్రం ఏకంగా ఏడు అవార్డులను దక్కించుకుంది.

## దేవర ఫస్ట్ డే కలెక్షన్స్ ఎంతో తెలుసా..?

### అధికారికంగా అనౌన్స్.. ప్రభాస్ త్రిబల్ ఆర్ రికార్డులు సేఫ్..



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 28:ఎన్టీఆర్ దేవర సినిమా నిన్న థియేటర్స్ లో రిలీజయి పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. ఫ్యాన్స్ ని మాత్రం ఈ సినిమా మెప్పిస్తుంది. ముఖ్యంగా ఈ సినిమాలోని యాక్షన్ సీన్స్ అదిరిపోయాయి అంటున్నారు ఆడియన్స్. ప్రపంచవ్యాప్తంగా దేవర సినిమా భారీగా రిలీజయింది. తాజాగా దేవర మూవీ యూనిట్ ప్రపంచవ్యాప్తంగా దేవర సినిమా మొదటి రోజు కలెక్షన్స్ ని అధికారికంగా ప్రకటించింది. దేవర సినిమా ప్రపంచవ్యాప్తంగా మొదటి రోజు ఏకంగా 172 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ వసూలు చేసినట్టు ప్రకటించారు. ఎన్టీఆర్ కెరీర్లోనే ఇది అత్యధికం. దీంతో ఎన్టీఆర్ ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. త్వరలో దసరా సెలవులు వస్తుండటం, నేడు, రేపు వీకెండ్ ఉండటంతో ఈజీగా 500 కోట్ల గ్రాస్ వసూలు చేస్తుంది దేవర అని అభిప్రాయ పడుతున్నారు. అయితే ఇప్పటివరకు అత్యధిక గ్రాస్ సాధించిన త్రిబల్ ఆర్ సినిమా రికార్డ్ మాత్రం సేఫ్ గానే ఉంది.త్రిబల్ ఆర్ మొదటి రోజు 223 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ సాధించగా ప్రభాస్ బాహుబలి 2 సినిమా 200 కోట్లకు పైగా సాధించింది. ఆ తర్వాత కల్కి 191 కోట్ల గ్రాస్ తో, ఆ తర్వాత ప్రభాస్ సలార్ 178 కోట్లతో నిలవగా, ఇప్పుడు దేవర 172 కోట్లతో టాప్ లిస్ట్ లో చేరింది.






## నెట్టింట్లో మౌనీ రాయ్ మంటలు.. హ్యాపీ బర్త్ డే బేబీ అంటూ నెటిజన్లు పోస్టులు!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 28: శనివారం నాగిన్ బ్యూటీ మౌనీరాయ్ బర్త్ డే. ఈ సందర్భంగా మాల్దీవ్స్ లో ఎంజాయ్ చేస్తోన్న పిక్స్ షేర్ చేసింది బ్రహ్మాస్త్ర బ్యూటీ...హ్యాపీ బర్త్ డే బేబీ అంటూ నెటిజన్లు పోస్టులు చేశారు..!

## జానీ మాస్టర్ కేసులో ట్విస్ట్..

### లేడీ కొరియోగ్రాఫర్ పై జానీ భార్య ఫిర్యాదు.. డబ్బున్న మగవారిని టార్గెట్ చేసి..



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 28:జానీ మాస్టర్ పై ఓ మహిళా కొరియోగ్రాఫర్ చేసిన లైంగిక వేధింపుల ఆరోపణలకు గాను పోలీసులు ఆయన్ని అరెస్ట్ చేసారు. ఇప్పటికే కస్టడీలో జానీ మాస్టర్ అవన్నీ ఆరోపణలు అని తనే నన్ను బెదిరించింది తెలిపాడు. తాజాగా జానీ మాస్టర్ భార్య ఆ మహిళా కొరియోగ్రాఫర్ పై సంచలన ఆరోపణలు చేసింది. ఈ ఫిర్యాదులో.. ఆ యువతి కొరియోగ్రాఫర్ గా పని చేయడం కోసం నా భర్తను ట్రాప్ చేసి ప్రేమ పేరుతో పేధింపులకు గురి చేసింది. అయిదేళ్లుగా నరకం అంటే ఏంటో నాకు చూపించింది. నేను ఆత్మహత్యాయత్నం చేసుకునే వరకు తీసుకెళ్లింది. నన్ను పెళ్లి చేసుకో అంటూ జానీ మాస్టర్ పై తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చింది. నా భర్త జానీ మాస్టర్ ను ఇంటికి రాకుండా అడ్డుకునేది. రోజుకు కేవలం 2 నుంచి 3 గంటలు మాత్రమే ఇంటికి పంపేది. ఆమె ఇంటికి నేను వెళ్లి జానీ మాస్టర్ ను నువ్వు ఇష్టపడితే చెప్పు ఆయన జీవితం నుంచి నేను వెళ్ళిపోతాను అన్నాను. కానీ ఆమె మాత్రం మాస్టర్ నాకు అన్నయ్య లాంటివాడు, మీరు నాకు వదిన అంటూ నమ్మించింది. నా భర్తతో కాకుండా మరికొంతమందితో ఆమెకు సంబంధం ఉంది. ఇవన్నీ తెలుసుకున్న జానీ మాస్టర్ అమ్మాయిని దూరం పెట్టాడు. దీంతో ఆమె కక్ష కట్టి తన పైన లైంగిక దాడి చేశాడు అంటూ అక్రమ కేసు పెట్టింది. పేరున్న డబ్బున్న మగవారిని టార్గెట్ చేసి ఇలా వేధింపులకు గురిచేస్తుంది. ఆమెతో పాటు ఆమె తల్లి కూడా ఇబ్బందులకు గురి చేసింది. ఆమె పెట్టిన అక్రమ కేసు ఆరోపణలపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. నాకు, నా పిల్లలకు ఏం జరిగినా ఆ తల్లి కూతుళ్ళదే బాధ్యత. నాకు, నా పిల్లలకు న్యాయం చేయాలని కమిటీని కోరుకుంటున్నాను అని తెలిపింది. దీంతో ప్రస్తుతం జానీ మాస్టర్ భార్య చేసిన ఆరోపణలు సంచలనంగా మారాయి.

## సమంత అంతే సైజ్ జీరో ఫిగర్ ఎలా మైంటైన్ చేస్తోందో ..!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 28: అమ్మాయిలు సైతం అసూయ పడే అందం సమంతది. ఒక్క విషయంలో అందరూ జెలసీ ఫీలయ్యే చేస్తుంది. ఎప్పుడూ సైజ్ జీరో ఫిగర్ మైంటైన్ చేస్తుంది. సమంత... స్టార్ అంతే! చేతిలో సినిమాలు ఉన్నా, లేకున్నా ఆవిడ ఎప్పుడూ మహిళలకు ఇన్స్పిరేషన్. ముఖ్యంగా అందం, ఫిట్నెస్ విషయంలో! మహిళలు చాలా మంది జెలసీ ఫీలయ్యే సైజ్ జీరో ఫిగర్ సమంత సొంతం. అంత సన్నగా ఎప్పుడూ ఎలా ఉంటావ్? ఆ ఫిగర్ ఎలా మైంటైన్ చేస్తావ్? అని సమంతను సోషల్ మీడియాలో అడిగే జనాలు చాలా మంది ఉన్నారు.



## ఐఫా 2024లో ప్రగ్యా జైస్వాల్ సందడి...

### అంత అందం ఏంట్రా బాబూ!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 28: పొడుగు కాళ్ల సుందరి ప్రగ్యా జైస్వాల్ మరోసారి తన స్టైలిష్ అండ్ గ్లామరస్ ప్రజెన్స్‌తో మెస్మరైజ్ చేశారు. ఐఫా 2024లో ప్రగ్యా జైస్వాల్ సందడి చేశారు. స్లీవ్ లెస్ టాప్, థై స్లిట్ బాటమ్ లో ప్రగ్యా జైస్వాల్ కనువిందు చేశారు. ఐఫా 2024 ఈవెంట్ జరగడానికి ముందు గ్రీన్ కార్పెట్ మీద ఆవిడ ఇలా కనువిందు చేశారు.

## అడల్ట్ స్టార్ అరెస్ట్.. ఎవరీ రియా బార్డే - అసలేం జరిగింది!



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 28:నకిలీ పత్రాలతో భారతదేశంతో అక్రమంగా ఉంటోందంటూ బంగ్లాదేశ్? అడల్ట్ స్టార్? రియా బార్డేని అరెస్ట్? చేశారు. ఈమె ఫొటోస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయిబంగ్లాదేశ్‌కు చెందిన అడల్ట్ స్టార్ రియా బర్డే ముంబైలో అరెస్టైంది. రియా బర్డేతోపాటు ఆమె కుటుంబం మొత్తాన్ని మహారాష్ట్ర థానే బ్రాంచ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.నకిలీ పాస్‌పోర్ట్‌పై రియా బర్డే, ఆమె కుటుంబ సభ్యులు.. హిందువులుగా మహారాష్ట్రలో నివసిస్తున్నారని ఉల్హాస్ నగర్? హిల్ లైన్ పోలీస్ స్టేషన్? కు సమాచారం అందింది. ఈమేరకు పోలీసులు వారిని అరెస్ట్ చేసి పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.రియా బర్డే తల్లి బంగ్లాదేశ్ నుంచి వచ్చి మహారాష్ట్రకు చెందిన ఓవ్యక్తిని పెళ్లి చేసుకున్నట్టు పేర్కొన్నారు. ఈ మేరకు రియాకు ఆమె సోదరుడు, సోదరికి కూడా నకిలీ ధ్రువపత్రాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు..ఇండియాకు వచ్చిన తర్వాత రియా తన పేరుని..ఇండస్ట్రీలో ఆరోహి బర్డే, బన్నా షేక్‌గా మార్చుకుంది. అడల్ట్ చిత్రాల్లో రియా బర్డే నటిస్తోందని పోలీసులు పేర్కొన్నారు.

PUBLISHED AND PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA ..Editor : **RR RATHNA**, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad,Telangana - 500013.
**RNI NO. T/TG/2024/ 1093** ..Mobile No : 7013794396, 9949152838 ,Website : www.eyyaltynews.comEMAIL ..ramannews9@gmail.com.